పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 135 | వరంగల్ | ఆదివారం, 08 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02





# పాలకుర్తికి ప్లాస్టిక్ ముప్పు!

- విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల పారబోత
- పట్టించుకోని పాలకులు, అధికారులు

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** ప్రస్తుతం ప్లాస్టిక్ ప్రపంచానికి పెను సవాలుగా మారుతుంది. ఎక్కడ చూసినా విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరుగుతుంది. కొన్ని దేశాల్లో నిషేధించినప్పటికీ.. అమలు మాత్రం నామమాత్రంగానే ఉంది. ఇక మన దగ్గర ప్లాస్టిక్ వాడకం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజుల్లుతుంది. వ్యాపారస్తులు అమ్మకాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పాలకుర్తిలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కుప్పలు కుప్పలుగా ఉండటంతో ప్రజలు సైతం భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఏమాత్రం గాలి వచ్చినా..

### నివాసాల్లోకి కవర్లు!

పాలకుర్తి పట్టణ జనాభా సుమారు 12000 వేలు. సుమారు 400 వరకు వివిధ రకాల దుకాణాలు నిర్వహణలో ఉన్నాయి. దాదాపుగా ప్రతి దుకాణంలో ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయి. వాడకం సైతం అదే రీతిలో ఉంది. ప్రజలు ఏ వస్తువులు కొన్న ప్లాస్టిక్ కవర్లే ఇచ్చి వాటిని అందజేస్తున్నారు. ఈ విషయంపై నూతనంగా ఏర్పాటైన పాలకవర్గ సభ్యులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వాడకాన్ని నిషేధించి, అమ్మకాలను అరికట్టాలంటున్నారు. ఆయా దిశగా అడుగులు వేస్తే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టే అని ప్రజలు భావిస్తున్నారు.

### గ్రామ సభలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం



**ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. ఈ విషయం ప్రజలు గ్రహించి పాటించాలని కోరుతున్నాం. అలాగే వ్యాపారస్తులు కూడా అమ్మకాలను తగ్గించాలి. ఈ విషయంపై పాలకవర్గ సభ్యులు చర్చించి గ్రామసభలో చర్చించి భవిష్యత్తు నిర్ణయం తీసుకుంటాం ప్లాస్టిక్ వాడకంపై చర్యలు దిశగా అడుగులేస్తాం.**

**- కమ్మగాని విజయ నాగన్న గౌడ్, సర్పంచ్ పాలకుర్తి**

## మున్సిపల్ ఎన్నికలకై

# పకడ్బందీ ఏర్పాట్లు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** పకడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికారులతో సమావేశనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబందిత పోలీస్ అధికారుల వివరణనిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయబ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలన్నారు. డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.






## గులాబీ దండు..

**తొర్రూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తుంది. మాజీ మంత్రి దయాకర్ రావు ఆధ్వర్యంలో చేపట్టిన ద్విచక్ర వాహన ప్రదర్శన సందడిగా మారింది. ప్రధాన రహదారి గులాబిమయంగా మారింది.**



## స్పీడ్ పెంచిన..

## కాంగ్రెస్..

**తొరూరు మున్సిపాలిటీ ప్రచారంలో కాంగ్రెస్ మరింత స్పీడు పెంచింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై పలుచోట్ల మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి కడప గడప తిరుగుతూ ప్రచారం చేపట్టారు.**

పాలకుర్తి వాణి
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం, 08 ఫిబ్రవరి 2026


# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

- మూడేళ్లలో ఆలయాన్ని అభివృద్ధిలో తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 14 నుండి 18 వరకు జనగాం జిల్లా పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తోపాటు ఆర్డీవో, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల, తహసిల్దార్ సూత్రం సరస్వతి, ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్నలతో కలిసి అధికారులు బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే.. మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ విఐపి పాసుల విషయంలోను చర్యలు తీసుకోవాలన్నారు. డిఎల్ పి ఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో వర్కల వేదవతి, పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ, పాలకుర్తి సీఐ వంగాల జానకిరామ్ రెడ్డి, ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, విద్యుత్ శాఖ ఏడిఈ బాచుపల్లి శ్రీధర్, ఏ ఈ రణధీర్, ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి అశోక్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పాలకుర్తి దేవస్థానం చైర్మన్‌గా రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, బమ్మెర గ్రామానికి చెందిన రాపాక సత్యనారాయణ ను నియమించారు.

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాలో రాబోయే ఎన్నికలను సమర్ధవంతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవో, ఏపీవోలకు శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



## పాఖాల పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ

పాలకుర్తి వాణి, కొడకండ్ల : కొడకండ్ల మండలం పాఖాల ప్రాథమి ఉన్నంత పాఠశాల పాఠశాల,ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీలో మేనేజర్ గా పనిచేస్తున్న రాపాక స్వాతినాగరాజు పాఖాల ప్రాథమికోన్నత పాఠశాలకు మూడు కంప్యూటర్లు అందజేశారు.ఈ సందర్భంగా స్వాతినాగరాజు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరింత అందుపుచ్చుకోవడానికి ఉపయోగపడే సాధనమైన కంప్యూటర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉంటే పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలుగుతారు. బాలికలు, మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్చుకున్నట్లయితే వారు ఆర్థికంగా మంచి ఉన్నత స్థితిలో ఉండటమే కాకుండా వారి కుటుంబాన్ని కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారు అని ఆలోచన కలిగి ఉన్న ఇన్ఫోసిస్ ఫౌండర్ అయినటువంటి సుధా మూర్తి ఆశయం మేరకు కంప్యూటర్లు అందజేయడం జరిగింది అని అన్నారు. విద్యార్థులు ఈ కంప్యూటర్ల ను ఉపయోగించుకుని చక్కటి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానుచందర్, పరుశరాములు, రవీందర్ , రిదా నౌషిన్ మరియు TGRS ప్రిన్సిపాల్ తమ్మీ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# కార్మెల్ విద్యార్థులకు విరివిగా పతకాలు

### చీఫ్ మినిస్టర్ సెకండ్ ఎడిషన్ పోటీల్లో రాణింపు




**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** కార్మెల్ కాన్వెంట్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు గత కొన్నేళ్లుగా పలు అంశాల్లో చిచ్చరపిడుగు వలే రాణిస్తున్నారు. చీఫ్ మినిస్టర్ కప్ - సెకండ్ ఎడిషన్ లో భాగంగా పాలకుర్తి అసెంబ్లీ స్థాయి క్రీడా పోటీల్లో ఈ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అథ్లెటిక్స్ అండర్-16 విభాగంలో 60 మీటర్ల పరుగుపందెంలో గంట సుహాస్య ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. జిలకర అక్షర ద్వితీయ స్థానంతో రజత పతకం, అండర్-16 లాంగ్ జంప్ పోటీల్లో జిలకర అక్షర ప్రథమ స్థానం సాధించి మరోసారి తన ప్రతిభను నిరూపించింది. బహుమతులు గెలుచుకుంది. అండర్-14 ట్రయథ్లాన్ విభాగంలో మిట్టపల్లి రామ్ చరణ్ ప్రథమ స్థానం సాధించాడు. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ లిజ్బెత్ జోస్ విజేత విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలతో పాటు విద్యలో కూడా ఇదే ఉత్సాహం కొనసాగించాలని సూచించారు.



## విద్యార్థులకు దాత వినయ్ చేయూత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** ఫ్రీ విల్ ఫౌండేషన్ గత కొంతకాలంగా పేదలతో పాటు నిరుపేద విద్యార్థులకు చేయూతనందిస్తుంది. శనివారం జనగామ జిల్లా పాలకుర్తి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 57 ఎగ్జామ్ ప్యాడ్లు, 90 పెన్నులను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కోడిశాల వినయ్ పంపిణీ చేశారు. ఈరవెన్నులో 40 ఎగ్జామ్ ప్యాడ్లు, 150 పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నరసయ్య, ప్రధానోపాధ్యాయులు రమేష్, పిడి అశోక్ కుమార్, సంస్థ చైర్మన్ కొడిశాల మానస, అడ్వైజర్ బాబు కొడిశాల, డీలర్ కొడిశాల శోభా రాణి, ప్రధాన కార్యదర్శి కొడిశాల పవన్ కళ్యాణ్, కోశాధికారి అలువాల నవీన్ పాల్గొన్నారు.

## పాఠశాలకు బల్లాల అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ZPHS గూడూరు పాఠశాలలో 1996, 97 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు గతంలో ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. అర్జుల రామ్ రెడ్డి, గందె రాధిక పాఠశాలకు లక్ష 20 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళంతో పాఠశాల విద్యార్థులకు 25 డిస్క్ బెంచీలను తయారు చేయించి ఈ రోజు సర్పంచ్ మాచర్ల స్వరూప పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. మడత రవీంద్రుడు, బెల్లి సంపత్, సర్దార్ అశోక్, మానుపాటి శ్రీనివాస్, గదరి నర్సింగ్, కూస సోమయ్య, తుమ్మ నాగలక్ష్మి, మాచర్ల సుజాత, పెద్దూరి కళావతి, వంగపల్లి స్వరూప, ఎనగందుల సునీత, టి రమేష్ బి కుమార్, పూజారి మల్లయ్య పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341